ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కమీషనర్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి వారి కార్యాలయము

పి.వి.యస్. ఐకాన్ బిల్డింగ్స్, పాతూరు రోడ్డు, తాడేపల్లి, గుంటూరు జిల్లా.

లేఖ నెం.34 /సి.పి.ఆర్.&ఆర్.డి./ఎల్.ఈ.డి./2018 తేది: 30-10-2019.

విషయము: పం.రా & గ్రా.అ. – ఎ.పి.పిఆర్ ఎల్.ఈ.డి. స్ట్రీట్ లైటింగ్ ప్రాజెక్ట్ – పాతసాంప్రదాయవీధి దీపాల స్థానంలో ఎల్.ఈ.డి. లైట్లు ఏర్పాటు –నిర్వహణ మరియు మరమ్మత్తులులైట్లు ఏర్పాటు చేసి 10 సంవత్సరాలపాటు నిర్వహించవలసిన EESL మరియు NREDCAP సంస్థలు సకాలములో మరమ్మత్తులుకు హాజరు కాని గ్రామ పంచాయతీలలో మరమ్మత్తులను సంబంధిత గ్రామ పంచాయతీ చేపట్టుటకు అనుమతించుట-గ్రామ పంచాయతీలకు తగు సూచనలు జారీ చేయుట గురించి.

సూచిక: 1.ఈ కార్యాలయపు లేఖ. నెం.34/సి పి ఆర్ & ఆర్ డి/ఎల్ ఈ డి/ 2018 తేది.28.10.2019.

2.స్టేట్ హెడ్, స్ట్రీట్ లైటింగ్ ప్రాజెక్ట్, EESL,విజయవాడ వారి లేఖ నెం. EESL/RO/0504/19-20/PR&RD/30 తేది:30.10.2019.

★★★

పైన కనబరచిన సూచికలోని విషయమును రాష్ట్రంలోని అందరు జిల్లా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావడమైనది.

గ్రామ పంచాయతీలలో ఎల్.ఈ.డి. వీధి దీపాల మరమ్మత్తులు మరియు నిర్వహణ సరిగా లేనందున ఎల్.ఈ.డి.లైట్లు సరిగా వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారని వివిధ జిల్లాలనుండి సంబంధిత జిల్లాలకు చెందిన శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు మరియు గౌరవ మంత్రివర్యులు గౌరవ పం.రా & గ్రా.అ. శాఖ మంత్రివర్యులు వారికి మరియు శ్రీయుత కమీషనర్, పం.రా. & గ్రా.అ.వారికి ఫిర్యాదు చేయుచున్నందున గ్రామ పంచాయతీలలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండుటకు గాను EESL/NREDCAP సంస్థలు సకాలములో స్పందించని యెడల సదరు గ్రామ పంచాయతీలలో తాత్కాలికముగా గ్రామ పంచాయతీలే నిర్వహణ మరియు మరమ్మత్తులు చేపట్టుటకు అనుమతించుచూ పై (1) వ నెంబరు సూచికలోని లేఖ ద్వారా జిల్లా పంచాయతీ అధికారుల ద్వారా అన్ని గ్రామ పంచాయతీలకు తెలుపడమైనది. మైనది. ఈ లేఖకు అనుబంధముగా తాత్కాలికముగా గ్రామ పంచాయతీలే నిర్వహణ మరియు మరమ్మత్తులు చేపట్టు విషయమై గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు ఈ క్రింద తెలిపిన విధముగా సూచనలు జారీ చేయడమైనది.

- గ్రామ పంచాయతీలో ఎల్.ఇ.డి. లైట్లు నిర్వహణలో ఏర్పడు సమస్యలను ఎప్పటికప్పుడు మండల స్థాయిలోఏర్పాటు చేసిన **"ఎల్.ఈ.డి సెల్" కు తెలియపరచి** సమస్యను పరిష్కరించుకొనుటకు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి బాధ్యతహించవలసిఉన్నది.
- గ్రామ పంచాయతీలలో ఎల్.ఇ.డి. లైట్లు పనిచేయనపుడు సదరు విషయమును లైట్లు ఏర్పాటుచేసి 10 సంవత్సరములపాటు నిర్వహించు EESL/NREDCAP సంస్థలు/వారి టెక్నికల్ సిబ్బంది/మండల స్థాయి"ఎల్.ఈ.డి సెల్" కు ముందుగా ఫిర్యాదు చేయవలెను. ఫిర్యాదు చేసిన 24 గంటల నుండి సమస్య స్థాయినిబట్టి 72 గంటలలోపు పరిష్కరించనియెడల మాత్రమే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్వహణ మరియు మరమ్మత్తులు చేపట్టవలెను.

- ఎల్.ఇ.డి. లైట్లు వెలగని విషయము మరియు మరమ్మత్తులకు గురి అయిన విషయమును EESL/NREDCAP సంస్థలు/వారి టెక్నికల్ సిబ్బంది/మండల స్థాయి"ఎల్.ఈ.డి సెల్" కు ఫిర్యాదు చేయుటకు డివిజను వారీగా ఏర్పాటుచేసిన "ఎల్.ఈ.డి.వాట్సప్" గ్రూపులో పోస్ట్ చేయవలెను. ఈ డివిజన్ స్థాయి "ఎల్.ఈ.డి.వాట్సప్" గ్రూపులో సంబంధిత డివిజనల్ పంచాయతీ అధికారి(డి.ఎల్.పి.ఓ.) EESL/NREDCAP సంస్థల జిల్లా/డివిజన్/మండల స్థాయి ప్రతినిధులు, వారి టెక్నికల్ సిబ్బంది, PMC/AMC గా నియమింపబడిన APSEEDCO కు సంబంధించిన ఫీల్డ్ ఇంజనీర్లు, డివిజన్ లోని అన్ని మండలాల విస్తరణాధికారులు(పం.రా&గ్రా.అ.) మరియు అన్ని గ్రామ పంచాయతీల పంచాయితీ కార్యదర్శులు సభ్యులుగా నమోదు కాబడి ఉంటారు.
- గ్రామ పంచాయతీలలో ఎల్.ఇ.డి. లైట్లు మరమ్మత్తులకు గురి అయి వెలగనప్పుడు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఖచ్చితమైన లొకేషన్ వివరములు ఇవ్వలేకపోవుచున్నందున రిపేర్ చేయుటలో ఆలస్యమునకు కారణమవుతున్నదని పై (2)వ సూచికలోని లేఖ ద్వారా స్టేట్ హెడ్, స్ట్రీట్ లైటింగ్ ప్రాజెక్ట్, EESL,విజయవాడ వారు తెలిపియున్నారు. కావున పంచాయతీ కార్యదర్శులు మరమ్మత్తులకు గురి అయి వెలగని ఎల్.ఇ.డి. లైట్లు యొక్క ఖచ్చితమైన ప్రాంతం (లొకేషన్) మరియు స్థంభం (పోల్) వివరములు డివిజను వారీగా ఏర్పాటుచేసిన "ఎల్.ఈ.డి.వాట్సప్" గ్రూపులో పోస్ట్ చేయవలెను. దీనివలన EESL/NREDCAP సంస్థలు/వారి టెక్నికల్ సిబ్బంది ఆ లొకేషన్/ పోల్ వద్దకు హాజరై ఫిర్యాదును త్వరగా పరిష్కరించుదురు.

కావున, రాష్ట్రంలోని అందరు జిల్లా పంచాయతీ అధికారులు పైన తెలియపరచిన సూచనలను ఆయా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు చేరవేసి వారిని ఆయా డివిజనల్ పంచాయతీ అధికారుల ద్వారా ఆ డివిజన్ లోని "ఎల్.ఈ.డి.వాట్సప్" గ్రూపులో తప్పనిసరిగా చేర్పించవలయును. ఒకవేళ ఏ డివిజన్ లోనైనా "ఎల్.ఈ.డి.వాట్సప్" గ్రూపు లేనట్లయితే వెంటనే సంబంధిత డివిజనల్ పంచాయతీ అధికారి గారిచే "ఎల్.ఈ.డి.వాట్సప్" గ్రూపును ఏర్పాటు చేయుటకుగాను తగు చర్యలు గైకొని గ్రామ పంచాయతీలలో ఎల్.ఈ.డి. వీధి దీపాల మరమ్మత్తులు మరియు నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదిగా రాష్ట్రంలోని అందరు జిల్లా పంచాయతీ అధికారులను కోరడమైనది

30/10/19

కమీషనర్ , పం.రా &.గ్రా.అ. తరపున

30/10/19

టు,

రాష్ట్రంలోని అందరు జిల్లా పంచాయతీ అధికారులకు..

నకలు:

శ్రీయుత స్టేట్ హెడ్, స్ట్రీట్ లైటింగ్, EESL, విజయవాడ గారికి.

శ్రీయుత వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, NREDCAP,తాడేపల్లి, గుంటూరు జిల్లా గారికి.

శ్రీయుత సి.ఇ.ఓ./మేనేజింగ్ డైరెక్టర్, APSEEDCO, విజయవాడ గారికి.